

# మనం

## ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం । 05 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 10



## వైద్య కళాశాల పనులను పూర్తి కావాలి

**కళాశాలను సందర్శించిన కలెక్టర్ విపి గౌతమ్**



**ఖమ్మం, సెప్టెంబర్ 4(మనం బ్యూరో) :** ప్రభుత్వ వైద్య కళాశాల మిగులు పనులన్ని త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టర్ ప్రభుత్వ కళాశాల సందర్శించి, పనుల పురోగతిని పరిశీలించారు. లెక్చర్ హాల్ కు సంబంధించి ఏసీ, ఫర్నీచర్ ఏర్పాట్లను చేయాలన్నారు. ఆర్ అండ్ బి శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న బాలికల, పాత జిల్లా వైద్య 2లో..

# నాలుగేళ్ల పాలన .. నలువైపులా అభివృద్ధి..





- రెండు సార్లు ఖమ్మం ప్రజలు దీవించారు
- మరోసారి దీవించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- కళ్యాణలక్ష్మీ చెక్కులు ఇంటింటికి పంపిణీ చేయడం సంతృప్తినిచ్చింది...
- నేను చేసిన అభివృద్ధి గురించి మా నాన్న మెచ్చుకోవడం సంతోషం వేసింది
- వర్గ, గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించలేదు...
- ఇన్ని అవకాశాలు కల్పించిన కేసీఆర్‌కు, కేటీఆర్‌కు కృతజ్ఞతలు

–రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం, సెప్టెంబర్ 4(మనం బ్యూరో) :** తన నాలుగేళ్ల పాలనలో ఖమ్మం నలువైపులా అభివృద్ధి చేశానని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 8 నాటికి మంత్రిగా నాలుగేళ్లు పూర్తి చేసుకోబోతున్న తరుణంలో సోమవారం మీడియాతో 2లో..

## మున్నేరుకిరువైపులా ఆర్‌సిసి వాల్ నిర్మాణం

**రూ.690 కోట్లు మంజూరు చేస్తూ జిఓ జారీ**

**రూ. 30 కోట్ల మూడు చోట్ల చెక్‌డ్యామ్‌ల నిర్మాణం**

**మంత్రిగా నాలుగేళ్ల పని సంతృప్తినిచ్చింది**

**రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం, సెప్టెంబర్ 4(మనం బ్యూరో) :** మున్నేరుకిరువైపులా ఆర్‌సిసి వాల్ నిర్మాణానికి రూ. 690 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జిఓ జారీ చేసిందని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మంలోని తన నివాసంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎనిమిది కిలోమీటర్లు మేర మున్నేరుకు ఆర్‌సిసి వాల నిర్మాణానికి 2లో..

## మంత్రి హరీష్ రావును కలిసిన బిఆర్ఎస్ అసమ్మతి నాయకులు

**సానుకూలంగా స్పందించినట్లు నాయకులు వెల్లడి**

వివరాలు 10లో..

## వనమాను గెలిపించుకొని సీఎం కేసీఆర్ కు బహుమతిగా ఇస్తా

- కొత్తగూడెం గడ్డ బీసీల అడ్డ
- వనమా గెలుపునెవ్వరు ఆపలేరు
- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర
- ఘనస్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు
- భారీ ర్యాలీ



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 04 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి సీనియర్ రాజకీయ నాయకులు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును కొత్తగూడెం నుండి గెలిపించుకొని సీఎం కేసీఆర్ కు బహుమతిగా ఇస్తానని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన ఎంపి వద్దిరాజు రవిచంద్ర మొట్టమొదటిసారిగా కొత్తగూడెం విచ్చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన 2లో..

# మున్నేరుకిరువైపులా ఆర్‌సిసి వాల్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాన న్నారు. ఎవరికి ఇబ్బంది లేకుండా ఆర్‌సిసి వాల్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే ప్లాన్ పూర్తయిందని, 33 అడుగులు పైన ఆర్ సిసి రక్షణ గోడ ఉంటుందని అన్నారు. అలాగే మున్నేరుపై మూడు చెక్ డ్యామ్ లు 30 కోట్లతో నిర్మించనున్నట్లు తెలిపారు. మున్నేరులో వాటర్ ఫ్లో ఉన్నప్పుడు బోటింగ్ పెట్టుకునేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే 180 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళిక సిద్ధమైందన్నారు. మొత్తంగా 1000 కోట్ల నిధులు వరద ఖమ్మానికి పారుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. నాలుగేళ్ళపాటు మంత్రి గా ఉన్న సమయంలో నాకు వెన్నుదన్నుగా ఉండి వేల కోట్ల నిధులు ఇచ్చిన కేసీఆర్ కి రుణపడి ఉంటానన్నారు. నాలుగేళ్ళ కాలంలో 2000 వేల కోట్లు నిధులు ఖమ్మం అభివృద్ధికి ఖర్చు చేశానన్నారు. ఖమ్మం ప్రజల రుణం ఎన్నడూ తీర్చుకోలేనిదన్నారు. తొమ్మిదిన్నర సవంత్సరాలుగా అండగా ఉంటున్న మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్ 14న ఖమ్మంలో హరీష్ రావు పర్యటన ఉంటుందని, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ని ప్రారంభించిన అనంతరం మమత ఆసుపత్రి సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఖమ్మం ప్రజలు ,సీఎం కేసీఆర్, కేటీఆర్ రుణం ఎన్నడూ తీర్చుకోలేనిదన్నారు. త్వరలో ఖమ్మంలో కేటీఆర్ పర్యటన కూడా ఉంటుందన్నారు. రాబోయే కాలంలో మూడో సారి గెలిపిస్తే ఖమ్మాన్ని ఇంకా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు. ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల పనులు పూర్తి కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్యాధికారి కార్యాలయం మొదటి అంతస్థులో ఏర్పాటుచేస్తున్న బాలుర హాస్టళ్లను కలెక్టర్ పరిశీలించారు. డైనింగ్ హాల్, కిచెన్ రూమ్, డార్మెటరీ లను పరిశీలించారు. డోర్, కిటికీలకు వైర్ మెష్ లు పరిశీలించారు. టాయిలెట్లకు కనెక్షన్లు ఇచ్చి, పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేయాలన్నారు. హాస్టళ్ల లోపల, ఏర్పాటుచేసిన ఫర్నిచర్ శుభ్రపరచాలని ఆయన అన్నారు. హాస్టల్ సౌకర్యం కోసం 38 మంది బాలికలు, 22 మంది బాలురు ఇప్పటివరకు నమోదు చేసుకున్నట్లు, మిగతా వారిలో స్థానికేతరులను సంప్రదించి, హాస్టల్ లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెయింటింగ్ రెండో కోట్, మిగులు పనులన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, కళాశాల ప్రారంభ దినాన మంచి వాతావరణం స్ఫూరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అనంతరం కలెక్టర్ జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటి, మేల్ మెడికల్ వార్డులను సందర్శించి ఎన్ని కేసులు ఈరోజు వచ్చినవి, ఎన్ని కేసులు డిశ్చార్జ్ చేసినది, ఏ ఏ వ్యాధులకు సంబంధించిన కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడారు. ఎప్పుడు అడ్మిట్ అయింది, డాక్టర్లు పరీక్షిస్తున్నది, సేవలు అందిస్తున్నది, భోజనం ఇస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్షణాలున్న వారికి డెంగ్యూ పరీక్ష చేయాలని, ప్రధాన ఆసుపత్రిలో రోజు 100 నుండి 150 పరీక్షలు చేయాలని ఆయన అన్నారు. డ్యూటీ వైద్య సిబ్బంది విధులు ఖచ్చితంగా నిర్వర్తించాలని, అత్యవసర సమయాల్లో రేడియాలజీ టెక్నీషియన్లను పిలిపించాలని, రోగులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వరరావు, ఆర్ఎంఓ శ్రీనివాసరావు, డిఎంఓ శ్రీనివాస్, డిఇ శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు వున్నారు.

# నాలుగేళ్ల పాలనలో... నలువైపులా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. నాలుగేళ్ల పాలన సంతృప్తినిచ్చిందన్నారు. ఇంత చక్కటి అవకాశాన్ని కల్పించిన ఖమ్మం ప్రజలకు, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.



**అరుదైన అవకాశాన్ని వినియోగించుకున్నా...**

2014 , 2018 ఎన్నికల్లో రెండు సార్లు ఖమ్మం ప్రజలు దీవించి ఎమ్మెల్యేగా గెలించారు. ప్రజలు నమ్మకాన్ని వమ్ము చేయకుండా 9 సంవత్సరాలుగా ఖమ్మం ఎమ్మెల్యేగా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధే లక్ష్యంగా పనిచేశాననే సంతృప్తి మిగిలిందని మంత్రి పేర్కొన్నారు. ఇది తనకు దొరికిన అరుదైన అవకాశమని అన్నారు . తిరిగి సీఎం కేసీఆర్ ప్రకటించిన లిస్టులో తన పేరు ప్రకటించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తనపై విశ్వాసం ఉంచిన సీఎం కేసీఆర్ కు మంత్రి కేటీఆర్ కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు .ఖమ్మం నుంచి తిరిగి పోటీచేస్తున్న తనను మూడవసారి దీవించి గెలిపించి మరింత అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని ఖమ్మం ప్రజలను కోరారు. తనకు కేసీఆర్ తనమంత్రివర్గంలో చేర్చుకొని ఖమ్మంకు ఏది కావాలంటే అది ఇచ్చారని ,అందువల్ల నేడు ఖమ్మం అన్ని రంగాల్లో అద్భుతంగా అభివృద్ధి చెందిందని సగర్వంగా చెప్పగలనని పువ్వాడ అన్నారు .కేసీఆర్ ఏ పని అప్పగించినా దాన్ని శిరసావహించి అమలు చేశానన్నారు. ఎంపీ, ఎమ్మెల్సీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ యస్ అభ్యర్థులను గెలిపించేందుకు కృషిచేశాని అన్నారు .ఎంపీ నామ ఎన్నిక, తర్వాత ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి , తాతా మధు ఎన్నికల్లో తన పాత్రను కేసీఆర్ ,కేటీఆర్ అభినందించారని అది నాజీవితంలో మరిచిపోలేనిది అన్నారు .ఖమ్మం అభివృద్ధికి ఎప్పుడు నిధులు కాదనలేదని అన్నారు .దానికి తగ్గట్లుగానే ఖమ్మం అభివృద్ధి రాష్ట్రానికి రోల్ మోడల్ గా మారిందని అన్నారు . అందువల్లనే కేసీఆర్ , కేటీఆర్ ఎక్కడ చెప్పినా ఖమ్మం అభివృద్ధిని చూసి రమ్మని అధికారులకు , ప్రజాప్రతినిధులకు చెప్పడం, వారిని పంపించడం తనకు గర్వకారణం అని అన్నారు. ఈసారి గెలిపిస్తే మరోసారి పువ్వాడ అజయ్ అవసరం ఉండ కుండా అన్ని అభివృద్ధి పనులు చేయిస్తానన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అయింది. కాంగ్రెస్ ,తెలుగు దేశం పార్టీలు అధికారంలోకి వచ్చాయి.కానీ ఖమ్మం నుంచి గెలిచినా ఎవరు మంత్రి కాలేదు కేసీఆర్ మంత్రివర్గంలో నాకు చోటు లభించడం ఖమ్మం ప్రజలు చేసుకున్న అదృష్టం ..తనకు వచ్చిన అవకాశాన్ని ఖమ్మం అభివృద్ధికి నాశక్తి వంచనలేకుడా పనిచేశాను.

**నలువైపులా అభివృద్ధి..**

నాలుగేళ్ల కాలంలో నలువైపులా అభివృద్ధి చేశానని మంత్రి పేర్కొన్నారు. రేపు జరగబోయే ఎన్నికల్లో ఖమ్మం ప్రజలు దీవించి గెలిపిస్తే మిగిలిన ప్రజల అవసరాలు తీర్చుతానని అన్నారు . అందుకు అందరి సహకారం అవసరమన్నారు. తొలుత తాను ఎంఎల్ఏగా పోటీ చేసినప్పుడు ఖమ్మంలో తాగునీటి ఇబ్బందులు తీర్చడం, మురికి కాల్వలు బాగు చేయించడం, రోడ్లు వేయించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 9 ఏళ్ల కాలంలో అన్ని పనులూ చేసినట్లు తెలిపారు. డ్రైన్లు , డివైడర్లు , సెంట్రల్ లైటింగ్ , రోడ్ల వెడల్పు , ఫౌంటైన్లు ఏర్పాటు , పార్కుల అభివృద్ధి . కూరగాయల మార్కెట్లు , కొత్త బస్సు స్టాండ్ , ఐటీ హబ్ , అగ్రహారం వద్ద రైల్ బ్రిడ్జి , లకారం ట్యాంక్ బండ్, వాకింగ్ ప్యారడైజ్ ,నూతన కలెక్టరేట్ , ఖమ్మంకు మెడికల్ కాలేజీ , ముస్తఫా నగర్ , ఇల్లందు రోడ్ , ఎన్టీఆర్ సర్కిల్ , నూతన కార్పొరేషన్ కార్యాలయం , పాత మున్సిపల్ కార్యాలయంలో లైబ్రరీ ఏర్పాటు.. ఇలా అన్ని పనులు చేసినట్లు పేర్కొన్నారు.

**గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించలేదు...**

జిల్లాలో ఎక్కడా గ్రూపు, వర్గ రాజకీయాలను ప్రోత్సహించలేదు. ఏ నియోజకవర్గంలో ఎక్కడ కాలు, వేలు పట్టలేదు. ఎవరి పని వారు చేసుకొని పోయేవిధంగా వ్యవహరించానని మంత్రి పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సలహా మేరకు ఎంతవరకు అవసరమో అంతవరకే ఉన్నానని అన్నారు . కానీ తనను హననం చేసేందుకు కొందరు ప్రయత్నించారని ఆవేదన వ్యక్తం చేశారు . ఒకప్పుడు జిల్లాలో రాజకీయ హత్యలు జరిగేవని ఇప్పుడు వ్యక్తిగత హననం జరుగుతోందన్నారు. గతంలో ఎమ్మెల్యేలుగా , ఎంపీలు చేసినవాళ్లు ఎక్కడైనా తట్టెడు పట్టి పోశారా అని ప్రశ్నించారు . ఒక చిన్న బోరు దగ్గరైన వారి శిలాఫలకం ఉందా అని అన్నారు . పని చేస్తేనేగా శిలా ఫలకం ఉండేదని విమర్శించారు. ఏ పనులూ చేయలేని, చేయని వాళ్లు కొత్త వేషాలతో వస్తున్నారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజల్ని కోరారు.

# వనమాను గెలిపించుకొని సీఎం కేసీఆర్ కు బహుమతిగా ఇస్తా

(మొదటి పేజీ తరువాయి)

వనమా వెంకటేశ్వరరావుకు కొత్తగూడెం టికెట్ ఇవ్వడం జరిగిందని, కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వనమాను గెలిపించే బాధ్యతను తెలంగాణ సీఎం కేసీఆర్ తనకు అప్పగించారని, ఆ బాధ్యతే శిరోధార్యంగా, ఎన్ని అవాంతరాలు ఎదురైనా వనమాని కొత్తగూడెం ఎమ్మెల్యేగా గెలిపించుకొని సీఎం కేసీఆర్ కు బహుమతిగా ఇస్తానని వద్దిరాజు తెలిపారు. ఇకనుండి కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి అంశాన్ని వనమాకు అనుకూలంగా మలుచుకుని ప్రజల ఆశీర్వాదంతో గెలిపించు కుంటానని వద్దిరాజు హామీనిచ్చారు. వనమా వెంకటేశ్వరరావు మంచి పట్టు గల బీసీ నాయకుడని ఉదయ ఖమ్మం జిల్లాలో మూడు జనరల్ స్థానాలలో కొత్తగూడెం స్థానాన్ని సీఎం కేసీఆర్ బీసీలకు కేటాయించారని, కానీ ప్రతిపక్షాలు బీసీలకు వెన్నుపోటు పొడిచి, మూడు జనరల్ స్థానాలలో అగ్రవర్ణాలకు టికెట్స్ ఇచ్చేందుకు కుట్రలు పన్నుతున్నారని బీసీలంతా తిరగబడాలని వద్దిరాజు పిలుపునిచ్చారు. తాను కేవలం ఇన్చార్జిని మాత్రమేనని, కెసిఆర్ హయాంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని, వచ్చే ఎన్నికలలో తిరిగి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని వద్దిరాజు స్పష్టం చేశారు.



**నన్ను 'మరొక్కసారి' ఆశీర్వదించండి- ఎమ్మెల్యే వనమా**

కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా తనను మరొక్కసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కొత్తగూడెం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తనకు కొత్తగూడెం టికెట్ కేటాయించిన కెసిఆర్ కు వనమా కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జిగా నియమితులైన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మొట్టమొదటిసారి కొత్తగూడెం నియోజక వర్గంలో పర్యటించిన సందర్భంగా, ఎంఎల్ఏ వనమా ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో వాహనా లతో , కొత్తగూడెం నియోజకవర్గ సరిహద్దు ప్రాంతమైన నాయకులగూడెంలో వద్దిరాజు రవిచంద్రకు ఘన స్వాగతం పలికారు. వాహనాల కాన్వాయ్ సుజాతనగర్, వేపలగడ్డ ,హౌసింగ్ బోర్డ్, విద్యానగర్ కాలనీ, పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి వరకు భారీ కాన్వాయ్ తో చేరుకున్నారు. వద్దిరాజు రవిచంద్ర రాక సందర్భంగా సుజాతనగర్ నుండి పాల్వంచ వరకు ఫ్లెక్సీలు బిఆర్ఎస్ పార్టీ తోరణాలతో నింపేసారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, కొత్తగూడెం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూ ఘర్ చైర్మన్ అన్వర్ పాష, యాకూబ్ పాషా, బిఆర్ఎస్ నాయకులు ఎం ఎ రజాక్, మున్సిపల్ కౌన్సిలర్లు బండారి రుక్మాంగదర్ బీసీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అబద్దాల ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

**-- రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ మాటల గారడి చెల్లదు**
**-- రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కోరుకుంటున్న ప్రజలు**
**-- వైరా ఆశావాహుడిగా ఉన్నా**
**-- విలేకరుల సమావేశంలో కృష్ణ రాథోడ్**



**కారేపల్లి, సెప్టెంబర్ 4 (మనం న్యూస్):** తొమ్మిదేళ్లపాటు అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టి కెసిఆర్ ప్రభుత్వాన్ని నడిపారని ఇక రాబోయే కాలంలో కేసీఆర్ అబద్దాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బిజెపి వైరా నియోజకవర్గ నాయకులు భూక్య కృష్ణ రాథోడ్ అన్నారు. సోమవారం కారేపల్లి మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా కృష్ణా రాథోడ్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో నుంచి భాజపా అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆశావాహుడిగా ఉన్నానని అందులో భాగంగానే పార్టీ ఆదేశించిన విధంగా క్షేత్రస్థాయిలో నియోజకవర్గంలోని ప్రతి గడపను తిరిగేందుకు స్పష్టమైన ప్రణాళిక ఏర్పరచుకున్నానన్నారు. గిరిజన నియోజకవర్గంగా పేరు ఉన్న వైరా అనేక రంగాల్లో వెనుకబడి ఉందని, తొమ్మిదేళ్ల కాలంలో వైరా అభివృద్ధి శూన్యంగా ఉందన్నారు. ప్రగతి భవన్లో సకల సౌకర్యాలు అనుభవిస్తున్న కెసిఆర్ కు రాష్ట్రంలో కనీస మౌలిక వసతులు, సౌకర్యాలు లేని ప్రజలు ఏ విధంగా కనిపిస్తారు అన్నారు. ఒక్కసారి ప్రగతిభవన్ గేటు దాటి చూడాలని అప్పుడే తెలంగాణ ప్రజలు పడే గోస కనిపిస్తుంది అన్నారు. తొమ్మిదేళ్ల కెసిఆర్ పాలనలో టీవీ సీరియల్ లాగా అబద్ధాలను చెప్పుకుంటూ ప్రజలను మోసగించారని, డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని మాయ మాటలు చెప్పారని, ఈ పథకం పూర్తిగా విఫలం కావడంతో గృహలక్ష్మి అనే పేరుతో మరొక కొత్త పథకంతో ప్రజలను మోసం చేసేందుకు తెరతీసారన్నారు. మాటలతో ప్రజలను మోసగించడం రాబోయే ఎన్నికల్లో చెల్లదని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలందరూ గుర్తించారన్నారు. తమ కుటుంబాల బంగారు తెలంగాణగా ఉంటాయని ఆశపడ్డ ప్రజలకు జరిగింది ఏమీ లేదని, కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారంగా మారిందని, రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్న కెసిఆర్ కుటుంబాన్ని ఇంటికే పరిమితం చేసి రాబోయే ఎన్నికల్లో ప్రజలు ప్రజాస్వామ్యానికి పట్టం కట్టనున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తమ పథకాలుగా చెప్పుకుంటూ కేంద్ర ప్రభుత్వంపై పసలేని విమర్శలు చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలకు ఒక్కసారే 115 మంది అభ్యర్థులను ప్రకటించి మేము గెలుస్తాము అని ధీమా వ్యక్తం చేయడం పట్ల ఎన్నికల నిర్వహణపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని అన్నారు. నియోజకవర్గంలో పోడు సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు కెసిఆర్ అందజేసిన పట్టాలు పంపిణీ కార్యక్రమం కంటి తుడుపు చర్యగా మాత్రమే ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు వైరా నియోజకవర్గంలోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానని రాబోయే ఎన్నికల్లో బిజెపి జండా ఎగిరేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా నాయకులు తురక నారాయణ, మండల నాయకులు తురక కోటేశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహపూరితమైన వాతావరణంలో జీవనం సాగించాలి

**హిజ్రాలకు సిఐ వసంత కుమార్ కౌన్సిలింగ్**



**మధిర, సెప్టెంబర్ 4(మనం న్యూస్):** మధిర సర్కిల్, పట్టణ పరిధిలోని హిజ్రాల(ట్రాన్స్ జెండర్స్) కు సోమవారం సీఐ జే.వసంత్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. తన కార్యాలయం ఆవరణలో వారితో మాట్లాడుతూ పెళ్లిళ్ల శుభకార్యాలు ఇతర కార్యక్రమాల సందర్భంగా నిర్వాహకులను సదరు కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేయవద్దని, ప్రేమతో అభిమానంతో నగదు గాని ఇతరత్రా ఏదైనా ఇస్తే తీసుకోవాలని సీఐ సూచించారు. అలాగే వాహన దారులు, రోడ్డుపై ప్రయాణించే వారిపట్ల గాని, దుకాణాల యజమానులు, ఇతర వర్తక వ్యాపార యజమానుల పట్ల గాని అసంబద్ధమైన రీతుల్లో వ్యవహరించే రాదని సూచించారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఆత్కూర్ క్రాస్ రోడ్, మాటూర్ క్రాస్ రోడ్, తదితర ప్రాంతాలలో రాత్రివేళ సంచారం పెరిగిందని, వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇటువంటి కార్యకలాపాలను మానుకోవాలని సూచించారు. అలాగే ప్రజలతో స్నేహపూర్వకమైన వాతావరణంలో జీవనం సాగించాలని ఎటువంటి న్యూసెన్స్ చర్యలకు పాల్పడినా సహించేది లేదని, చట్ట పరిధిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మధిర సర్కిల్ పరిధిలో ఇందుకు భిన్నంగా మీవిషయమై ఎటువంటి ఫిర్యాదు, లేదా సమాచారం అందినా సుమోటో గా కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సీఐ వసంత్ కుమార్ హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యం బ్రతకాలంటే కాంగ్రెస్ రావాలి

-- బూత్ ఏజెంట్లు బాధ్యతగా పనిచేయాలి
-- బి ఎల్ ఏ సమావేశంలో పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**కారేపల్లి, సెప్టెంబర్ 4 (మనం న్యూస్):** దేశం, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బ్రతకాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆ దిశగా క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్లు పనిచేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ అధ్యక్షతన బూత్ లెవల్ ఏజెంట్ల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పువాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో పాలక ప్రభుత్వాలు చేపడుతున్న నిర్ణయాల వల్ల ప్రజాస్వామ్యం కూని అవుతుందని, ప్రజలందరూ అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వాటన్నిటికీ చరమగీతం పాడాలంటే అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గం అన్నారు. అందులో భా గ ం గా నే క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసేందుకు ప్రత్యేక కా ం  ్ర స్  వ్ వా ల ం చేపడుతున్నామన్నారు. కాంగ్రెస్ టికెట్ నియోజకవర్గంలో ఎవరికి వస్తుందా అనే విషయాన్ని కార్యకర్తలు అందరూ పక్కకు పెట్టి ఎవరికి వచ్చినా కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు సంసిద్ధులు కావాలన్నారు.4 జి అని కాంగ్రెస్ నాయకులను అమిత్ షా ఎద్దేవా చేశారని, మోడీ, అదాని, అంబానీలతో దేశాన్ని దోచుకునే ఫోర్ జిగా తయారయ్యారన్నారు. వంద రోజులు కష్టపడితే నియంతృత్వ పాలనలకు చరమగీతం పాడవచ్చు అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశించిన విధంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ బిఎల్ఏ ఇంచార్జ్ బాలగంగాధర్ తిలక్, జిల్లా యూత్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్లపల్లి సంతోష్, దొబ్బల సౌజన్య, ఎల్ డి ఎం వైరా ఇన్చార్జ్ మద్దినేని రమేష్, బి ఎల్ ఏ మండల ఇన్చార్జి రామ్మూర్తి నాయక్, మండల బిసి, ఎస్టి, ఎస్సి, యూత్ సెల్ అధ్యక్షులు బోళ్ళ రమేష్, వాంకుడోత్ గోపాల్ నాయక్, మేదరి ప్రతాప్, సాయి, నాయకులు సురేందర్ మనియర్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారంలో కందాల ఫౌండేషన్ ద్వారా ప్లేట్లు గ్లాసులు పంపిణీ



**కూసుమంచి, సెప్టెంబర్ 4(మనం న్యూస్):** కూసుమంచి మండలం పోచారం గ్రామంలో కందాళ ఫౌండేషన్ ద్వారా ప్లేట్ – గ్లాసుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి కందాళ విజయమ్మ , వారి చిన్న కుమార్తె దీప్తి పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో చిన్న కుమార్తె దీప్తి మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఎప్పుడూ చదువుకే ఎక్కువ ప్రియర్టీ ఇస్తారు , భవిష్యత్తులో మీకు ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే ఏప్పుడు మీకు అందుబాటులో ఉంటారు అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామ సాయం బాలకృష్ణారెడ్డి .పుట్ట అంజయ్య. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 4 (మనం న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం తిరుమలాయపాలెం మండలం మహమ్మదాపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పాల్గొని ప్రసంగించారు శ్రీను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని గృహలక్ష్మి దరఖా చేసుకున్న వాళ్ళందరికీ ఇవ్వాలని డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. వెంటనే ధరలను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగాటి సురేష్ తుళ్లూరి నాగేశ్వరరావు దాసరి మహేందర్ వసు పొంగు వీరన్న వీరేశం భద్రమ్మ రవి వీరన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కురుమలకు గొర్రెలు పంపిణీ



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 4 (మనం న్యూస్) :** గొల్ల కురుమలకు ఆర్థికంగా బలోపేతం చేయటం, మాంసం ఉత్పత్తిని పెంచటం లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల నాయకులు తెలిపారు చేశారు. సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో 49 యూనిట్లు గొర్రెలు పంపిణీకి మంజూరు అవ్వగా నేడు 12 యూనిట్లను మండల ప్రజా ప్రతినిధుల నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు , జెడ్పిటిసి రామారావు , ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్ రావు , ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు , ఎంపీటీసీ పాలకుర్తి సునీతరాజు ,సర్పంచ్ చెట్టుమాల రేణుక ఈశ్వర్ ,బిఆర్ఎస్ పార్టీ జోనల్ అధ్యక్షులు కొడిమెల అప్పారావు , గ్రామకమిటీ సెక్రటరీ కొత్త సాంబ , జవ్వాజి అప్పారావు , మాచినేని నరేంద్ర ,మారోజు నాగేశ్వరరావు ,తాళ్ల రమేష్ , పత్తిపాటి విజయ్ , రాంబాబు ,చెన్నరావు ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వెట్నారి డాక్టర్స్ గంగాధర్ , లాల్ బి తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డుల పునఃశ్చరణ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవం

**– ముఖ్య అతిథిగా సీనియర్ సెక్యూరిటీ అధికారి ట్రైనింగ్ అధికారి యం డి జాకీర్ హుస్సేన్**

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 04 (మనంప్రతినిధి) :** సింగరేణి యస్ అండ్ పిసి ట్రైనింగ్ సెంటర్, కార్పోరేట్ లో 74వ బ్యాచ్ సెక్యూరిటీ గార్డుల పునఃశ్చరణ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి యం.డి. జాకీర్ హుస్సేన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి మరియు ట్రైనింగ్ అధికారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో యం.డి. జాకీర్ హుస్సేన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి మరియు ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ, సెక్యూరిటీ సిబ్బందిలో దేహ దారుఢ్యం, మానసిక దారుఢ్యం, వృత్తి నైపుణ్యం పెంపోదించేందుకు శిక్షణా తరగతులను నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణా కేంద్రం ద్వారా నూతనంగా యస్ పిసి విభాగములోకి వచ్చే సిబ్బందికి బేసిక్ మరియు ఇండక్షన్ ట్రైనింగ్, యస్ అండ్ పిసి విభాగములో విధులు నిర్వహించే సిబ్బందికి రిఫ్రెషర్ ట్రైనింగ్, ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్, అన్ ఆర్మడ్ కంబాట్, ట్రాఫిక్ కంట్రోల్, ఇంటెలిజెన్స్, పి.టి., మరియు డ్రిల్ ఇన్ స్ట్రక్టర్ ట్రైనింగ్ లను ఇవ్వడం జరుగుందని తెలిపారు.ఈ శిక్షణ రెండు వారాల పాటు మూడు విభాగాల్లో ఇవ్వడం జరుగుతుందని, పిటి. విభాగములో ఆర్.టి.సి., వి.టి.సి. స్విమ్మింగ్, మరియు యోగాలో శిక్షణనివ్వడం జరుగుందని, డ్రిల్ విభాగములో ఫుట్ డ్రిల్, లారీ డ్రిల్, సెరిమోనియల్ డ్రిల్, సెక్యూరిటీ ఆపరేషన్స్ లో భాగంగా సెక్యూరిటీ చట్టాలు, ఫిజికల్ సెక్యూరిటీ, ఐ.పి.సి. సిఆర్.పిసి., ఐ.ఇ.ఏ లో సెక్యూరిటీకి ఉపయోగ పడు చట్టాలు, ప్రైవేట్ డిఫెన్స్ హక్కు, సెక్యూరిటీ ఆఫ్ మెటీరియల్, ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్, అధునాతన సెక్యూరిటీ విజ్ఞానము గురించి ఇంటర్నల్ మరియు ఎక్స్ టర్నల్ ఫ్యాకల్టీ ద్వారా బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను విధులలో పాటిస్తూ, మెరుగైన వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వహిస్తూ, డిపార్టుమెంటుకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో యన్.వి. రమణ, కార్పోరేట్ జూనియర్ ఇన్స్ పెక్టర్, ఇన్స్ట్రక్టర్లు, అన్ని ఏరియాల నుండి వచ్చిన సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన సోయం వీరభద్రం

**దమ్మపేట, (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామం లో మాజీ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల.నాగేశ్వరరావు గారి స్వగృహం లో మర్యాదపూర్వకం గా కలిసిన అశ్వారావుపేట నియోజిక వర్గ సీనియర్ రాజకీయ నాయకులు సోయం వీరభద్రం ఇటీవలే వైయస్ఆర్ తెలంగాణ పార్టీ కి రాజీనామ చేసిన సోయం. మాజీ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి నీ కలవడం అశ్వారావుపేట నియోజక వర్గం లో రాజకీయం మరింత వేడెక్కింది. వీరి యిరువురి భేటి రాజకీయ ప్రధాన్యత సంతరించుకుంది. కొన్ని రోజులు క్రీతం తుమ్మల. నాగేశ్వరరావు ను కలవడం ..రాజకీయ రంగం లో రాణించాలంటే తుమ్మల ఆశిస్సులు ఉంటె భవిష్యత్ లో తుమ్మల గారి తో ప్రయాణం అన్నట్లు చెపుతున్నారు....తుమ్మల కాంగ్రెస్ పార్టీ చేరటం దాధాపు ఖాయమే.....వారి తో పాటు మొన్నటి వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నా సోయం మాతృ పార్టీ అయ్యిన కాంగ్రెస్ పార్టీ చేరిక కు సుముఖం గా ఉన్నట్లు ప్రాధామిక సమాచారం .....అధే జరిగితే అశ్వారావుపేట నియోజిక వర్గం లో కాంగ్రెస్ పార్టీ లో పెను మార్పులు జరిగె అవకాశాలు ఉన్నయి.



# నియోజవర్గ సమస్యలపై ఐటిడిఏపీవోని కలసిన జెడ్పిటిసి పైడి

**దమ్మపేట, (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట జడ్పిటిసి గౌరవనీయులు శ్రీ పైడి వెంకటేశ్వరావు భద్రాచలంలో ఐటీడీఏ పీవో ని కలసి నియోజకవర్గంలో పలు సమస్యలపై చర్చించారు ముందుగా దమ్మపేట మండలంలో గండుగులపల్లి మొండి వర్రె నాగుపల్లి దురదపాడు గ్రామాలలో పోడు భూములు పట్టాలు సుమారు 400 మందికి మంజూరు అయ్యి పాస్ బుక్స్ రానందున పిఓ గారితో చర్చించారు పిఓ దీనికి సానుకూలంగా స్పందించి సాంకేతిక లోపం వలన కొంత జప్యం జరిగినది త్వరలో ఇచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు అలానే ములకలపల్లి మండలంలో చౌటిగుడెం మొగారాలగుప్ప పలు గ్రామాల్లో పోడు భూములు పట్టాలు మంజూరు అయ్యి బుక్స్ ను రానందున వాటి గురించి కూడా చర్చించగా సానుకూలంగా స్పందించి త్వరలో ఇచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు అలానే అశ్వారావుపేట నియోజకవర్గంలో గిరి వికాస్ బోర్లు మంజూరు అయినవి వాటి కరెంటు లైన్ ల గురించి చర్చించగా ఏడీ ని పిలిచి చర్చించి అవి త్వరగా అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు దమ్మపేట మండలంలోని బోల్లెగట్టు గ్రామంలో పాఠశాలకు ప్రహరీ గోడ లేనందున



దాని మంజూరు కొరకు నిధులు అడగగా తగు అధికారులతో మాట్లాడి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు వారితో ఆంకంపాలెం ఎంపీటీసీ సోడెం మహాలక్ష్మి గంగారాజు గారు

# ఉసిర్లగూడెంలో పోషకాహారోత్సవాలు

**అశ్వారావుపేట, టౌన్ సెప్టెంబర్ 04( మనం న్యూస్ ):**
మండలంలోని ఉసిర్లగూడెంలో సోమవారం నాడు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపాక సెక్టార్ ఉసర్లగూడెం అంగన్వాడి సెంటర్ లో సూపర్వైజర్ స్వరాజ్యం, అంగన్వాడి టీచర్ వరలక్ష్మితో కలిసి పోషకాహార లోపాలను లేకుండా చూసేందుకు పలుకు అవగాహన కల్పించారు. ఆరోగ్య వంతులుగా ఉండాలంటే ప్రతి ఒక్కరు పోషక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పోషకాహార లోపాల వలన ఎత్తుకు తగ్గ బరువు ఉండరని, అందువల్ల ఆరోగ్యానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందని సూపర్వైజర్ స్వరాజ్యం తల్లులకు తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే ఆకుకూరలు కూరగాయలు మనకు అందుబాటులోనే ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం నాగమణి, ఆయా సీతమ్మ, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశ తిరుపతమ్మ, గర్భిణీలు బాలింతలు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**మధిర, సెప్టెంబర్ 4(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం విడుదల చేసిన 30 కోట్లతో మధిర మున్సిపాలిటీ నందు గల 4వ వార్డు ఇల్లేందులపాడు లో పలు సిసి రోడ్లకు సుమారు 50లక్షల విలువ చేసే పనులుకు శంకుస్థాపనలు మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మధిర మునిసిపల్ కమీషనర్ రమాదేవి ,బిఆర్ఎస్ పార్టీ మధిర మున్సిపాలిటీ వివిధ హోదాలో ఉన్న నాయకులు, కౌన్సిలర్లు, అధికారులు ,వార్డు సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**..11 నుండి అంగన్వాడీల సమ్మె**



**సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 4(మనం న్యూస్):** సిఐటియు సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంగనవాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ సత్తుపల్లి తహ శీల్దార్‌కు, సత్తుపల్లి ఐసిడిఎస్ సత్తుపల్లి ప్రాజెక్టు అధికారికి సమ్మె నోటీసును అందచేశబూరు. ఈ నెల 11వ తేదీన నుండి సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కోలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాని కి చెందినవారని, గత 45 సంవత్సరాలు ఐసిడిఎస్ లో పనిచేస్తున్నారని, వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ లకు ఇలాంటి సౌకర్యాలు ఏమీ కల్పించడం లేదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సెప్టెంబర్ 11 లోపు అంగనవాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించు కుంటే తమ హక్కులపై పోరాటం తప్పదంటూ హెచ్చరించారు.

## పేరుకే మేజర్ గ్రామ పంచాయితీ

**బూర్గంపహాడ్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో సారపాక మేజర్ గ్రామ పంచచాయితీ నందు గల రాజీవనగర్, గాంధీనగర్ చుట్టుపక్కల కాలనీ ల్లో పారిశుద్యం పడకేసింది.మలేరియా, టైఫాయిడ్, డెంగీ జ్వరాలతో వనికిపోతున్నారు. వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు కష్టపడి సంపాదించిన డబ్బాంత హాస్పిటల్స్ పాలు అవుతున్నాయి.ప్రజల గోస ఎవరు పట్టించుకోవడం లేదు ఫాగింగ్ ఒక రోజు చేసారు అది కూడా ప్రధాన రహదారి మీద మాత్రమే రోజు ఎందుకు చెయ్యరు? మరి అంతర్గత వీదులలో ఇక ఏమి చేయరు. పారిశుద్య పనులు సరిగా నిర్వహించడం లేదు.పైప్స్ కోసం అక్కడ అక్కడ గోతులు తీసి పని పూర్తి చేయకుండా వదిలేసారు.వైద్య ఆరోగ్య శాఖ కూడా ప్రజల రోగాల పట్ల అప్రమత్తం చేయడం లేదు, మెడికల్ క్యాంపలు పెట్టడం లేదు హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి, రక్త పరీక్షలు నిర్వ వహించాలి. సారపాక పంచాయితీ మొత్తానికికాల్వల నిర్మాణం కానీ, కనీసం తూరలు వేయించడం కానీ చేయడం లేదు.కొన్ని రోడ్స్ వేయకుండా ఎందుకు వదిలేశారు. అభివృద్ధి ఏది స్థానికంగా ఉన్న మాకు నిధులు ఖర్చు పెట్టకుండా, మా సమస్యల మీద ద్రుష్టి సారించకుండా కాల యాపన చేయడం తగదని ప్రజలు కోరుతున్నారు.

# సెప్టెంబర్ 11 నుండి అంగన్వాడీల నిరవధిక సమ్మె

## తహశీల్దార్ కి సమ్మె నోటీసు

**ఇల్లందు, సెప్టెంబర్ 04 (మనం న్యూస్):** ఇల్లందు సెప్టెంబర్ 11 నుండి సిఐటియు ఏఐటియుసిల ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలు వారు తెలిపిన వివరాల ప్రకారం అంగన్వాడీ సమ్మెకు సిద్ధమవుతుందని సిఐటియు అంగన్వాడీ నేత ఈసం వెంకటమ్మ, ఏఐటీయూసీ నేత మమత, నేతృత్వంలో ఇల్లందుతహశీల్దార్ కోట రవికుమార్ కి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 11 నుండి అంగన్వాడీ సెంటర్ కు తాళాలు వేసి టీచర్, ఆయా లు సమ్మె లో పాల్గొననున్నట్లు వారు తెలిపారు.తహశీల్దార్ కి తాము సమ్మె లో ఉన్నంత కాలం బీఎల్ఓ డ్యూటీచేసిదిలేదనితెలిపారు.కనీస వేతనం ఇవ్వాలని 10లక్షల గ్రాట్యుటీ,పెన్షన్, ఈ ఎస్ ఐ,ఇన్సూరెన్స్ తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు చేసిన ఫలితం లేని కారణంగా సమ్మె బాట పడుతున్నామని సీఐటీయూ , ఏఐటీయుసీ జిల్లా నేతలు ఈసం వెంకటమ్మ,మమత లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ ఏఐటియూసి నేతలు కల్లేపల్లి మరియ,ఫాతిమా, నాగలక్ష్మి, కారం పద్మ, అంజలి మేరి,సుజాత, కడారీ వెంకటమ్మ,నాగమణి, అబ్దుల్ నబి, బంధం నాగయ్య, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.............పెరిగిన జీతాలు ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఈఓ అఫీసు ముందు మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నామధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం పెరిగిన జీతాలు ఇవ్వాలని,కోడిగుడ్డు ప్రభుత్వమే సరఫరా చేయాలని,పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఇల్లందు మండల విద్యా శాఖ అధికారి కార్యాలయం వద్దధర్నానిర్వహించారు.అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారి ఆనంద్ కి అందజేశారు.అనంతరం జరిగిన సభలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్జిల్లా



ప్రధాన కార్యదర్శి సుల్తానా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు చెల్లించాలని,కొత్త మెనూ ను సవరించాలని,కోడిగుడ్డు ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, సబ్సిడి పై గ్యాస్ డబుల్ సిలిండర్ ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు పూర్తిగా వచ్చేంతవరకు కోడిగుడ్డు పెట్టలేమని తెలిపారు. సీఐటీయూ నాయకులు అబ్దుల్ నబి, యూనియన్ నాయకులు కుమారి, సావిత్రి కనకమ్మ ఓదెమ్మ కౌసల్య లక్ష్మీ మమత జయ యశోద స్వరూప మాధవి సువర్ణ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# 1969 కొత్తగూడెం పట్టణ తెలంగాణ ఉద్యమ కారుల నూతన సంఘం ఎన్నిక

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 04 (మనంప్రతినిధి):** 1969 కొత్తగూడెం పట్టణ తెలంగాణ ఉద్యమకారుల నూతన సంఘాన్ని సోమవారం ఎన్నుకున్నట్లు సంఘ బాధ్యతలు తెలిపారు. ప్రకాశం స్టేడియం ఎదురుగా ఉన్న ఫంక్షన్ హాలులో 1969 కొత్తగూడెం పట్టణ ఉద్యమకారుల సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన సంఘాన్ని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ప్రాణాలకు తెగించి 1969 ఉద్యమంలో పాల్గొన్న తమకు తెలంగాణలో గుర్తింపు లేకుండా పోయిందని, తెలంగాణ వస్తే మొదటి దేశ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పాల్గొన్న తమను గుర్తిస్తారని ఆశించామని, కానీ తెలంగాణ కోసం వీరోచితంగా పోరాడిన తమను పట్టించుకోకపోవడం చాలా దారుణమైన విమర్శించారు.1969 ఉద్యమంలో పాల్గొన్న తమకు ఉద్యమ స్ఫూర్తి ఏమాత్రం తగ్గలేదని, తాము భవిష్యత్ కార్యాచరణ కోసం నూతన సంఘాన్ని ఎన్నుకుంటున్నట్లు వక్తలు తెలిపారు. ఈ నూతన ఉద్యమ కారుల సంఘం అధ్యక్షునిగా టి.హరిగోపాల్, ఉపాధ్యక్షునిగా ఆర్ దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా కె జి ఎస్ మాథ్యూస్, ఉప ప్రధాన కార్యదర్శిగా యాదగిరి, కోశాధికారులుగా ఈ జయరాజు, డి నాగేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పి రామచందర్, ఇనగాల శంకర్, టి రామచందర్ జానీ భాష, బండి నరసయ్య, కే కొమురయ్య, ఎస్ మంగపతి రావు, డి ప్రసాద్ రావు , బలరాం సింగ్, విశ్వనాథం, ఎండి రషీద్, విజయరామరాజు లను ఎన్నుకున్నట్లు సంఘ



బాధ్యులు తెలిపారు. ఆడిటింగ్ పరిశీలకలుగా బాలరాజు, కే సందీప్, షోలాపూరి, రాయమల్లు, బిఆర్ ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. చీఫ్ అడ్వైసర్లుగా అబ్బ రాజయ్య, బిఆర్ ప్రసాద్, వీరస్వామి, శైలేందర్, జి తిరుపతయ్యలను ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయకండి

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 4 (మనంప్రతినిధి):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు . సోమవారం ఐడిఓసి సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎండార్స్ చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు నిశిత పరిశీలన చేయాలని , ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు . సమస్య పరిష్కరించాలని ప్రజావాణిలో వచ్చిన ముఖ్యమైన దరఖాస్తులు ..పినపాక మండలం , భూపాలపట్నం గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్స కృష్ణంరాజు సర్వే నెం . 765 లో రెండున్నర కుంటల భూమి ఆర్ మరియు ఇద్దరు విఆర్ఎల సమక్షంలో సర్వేయర్ జూలై 4 న న సర్వే చేసి పంచనామా ఇవ్వకుండా ఒక నెల తరువాత ఆగస్ట్ 31 న ఇచ్చారని , ఈ నెల 1 న సర్వేయర్ ఆ భూమి 739 సర్వే నెంబర్ లో ఉన్నదని చెప్పారని , ఎందుకు వ్యత్యాసం వచ్చిందో విచారణ నిర్వహించి నివేదికలు అందచేయాలని పినపాక తహసిల్దార్ను ఆదేశించారు . మణుగూరు మండలం , బండారుగూడెం ఆదర్శ నగర్కు చెందిన చల్లా నర్సయ్య తన ఇంటిస్థలాన్ని కొందరు కబ్జా చేసి వృద్ధుడైన తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని , అలాంటి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని చేసిన పిర్యాదను పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం మణుగూరు తహసిల్దార్కు ఎండార్స్ చేశారు . ముల్కలపల్లి మండలం , రామచంద్రాపురం గ్రామానికి చెందిన కారం దావీద్ రామచంద్రాపురం నందు రెండు వాటర్ట్యాంకులు ఉన్నా తాగునీటి సౌకర్యం ఆగమ్యగోచరంగా ఉందని , వర్షాలు వచ్చినపుడు వెలుగుతున్నాయని , మామూలు టైంలో రావట్లేదని , డ్రైనేజి వ్యవస్థ గురించి పట్టించుకోవడం లేదని , బ్లీచింగ్ కూడా చల్లడం లేదని పేర్కొంటూ చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం జిల్లా పంచాయతీ అధికారికి ఎండార్స్ చేశారు . చంద్రుగొండ మండలం , తిప్పనపల్లితండాకు చెందిన సర్వే నెం .146 / 16 / 1 లో ఉన్న భూమికి పట్టాదారు పాసు పుస్తకం ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం కలెక్టరేట్ ఈ సెక్షన్ పర్యవేక్షకులకు ఎండార్స్ చేశారు . మణుగూరు మండలం , కూనవరం గ్రామానికి చెందిన చెక్కా రమేష్ నిరుపేద కుటుంబానికి తనకు దళితబంధు పథకం ద్వారా ఆర్థిక సాయం అందించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఎస్సి కార్పోరేషన్ ఈడికి ఎండార్స్ చేశారు . పాల్వంచ మండలం , పునుకుల గ్రామానికి చెందిన



భూక్యా శారద దేవిజతండాలోని మిని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తూ తన అత్త భూక్యా పాతిలి అనారోగ్య కారణాలతో గత నెల 3 వ తేదీన మరణించారని , అట్టి పోస్టును తనకు ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు .కారుణ్య నియామకాల కోసం....ఆరేళ్లుగా కారుణ్య నియామకాల కోసం ఎదురు చూస్తోన్న తమకు అర్హతకు తగ్గ ఉద్యోగాలివ్వాలని జిల్లా పరిషత్తుకు చెందిన కారుణ్య నియామక అభ్యర్థులు కలెక్టర్ కు విన్నవించారు. ఎనిమిది జిల్లాల్లో జెడ్పీ పరిధిలోని అభ్యర్థులకు ఇప్పటికే నియామకాలిచ్చారని పేర్కొన్నారు. ఇట్టి దరఖాస్తుపై నివేదికలు అందచేయాలని కలెక్టర్ జెడ్పీ సీ.ఈ.ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు , మధుసూదన్ రాజు , అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**– ఎస్పీ డాక్టర్ వినీత్ జి**

**– ఆగస్ట్ నెలలో లో అందిన 30 ఫిర్యాదులు**

**– 05 ఎఫ్ఐఆర్ లు నమోదు**

**– కౌన్సెలింగ్ ద్వారా 10 కేసులు 15 పెట్టీ కేసులను నమోదు**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 04 (మనంప్రతినిధి):** మహిళలు,యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ఆగస్ట్ మాసంలో అందిన 30 ఫిర్యాదులలో 05 ఎఫ్ఐఆర్ లు నమోదు చేసి, కౌన్సెలింగ్ ద్వారా 10 కేసులు,15 పెట్టీ కేసులను నమోదు చేసినట్లు వివరాలను వెల్లడించారు.చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు.మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు 8712682131 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## రాంబాయమ్మకు బిఆర్ఎస్ నాయకులు నివాళి



**కారేపల్లి, సెప్టెంబర్ 4 (మనం న్యూస్) ;** మండల పరిధిలోని విశ్వనాథ్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తాత వెంకన్న తల్లి రాంబయమ్మ దశదినకర్మకు సోమవారం టిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. రాంబాయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు అజ్మీర వీరన్న, హోటల్ శ్రీను, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, ఏఎంసి డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్య రాంకిషోర్ నాయక్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తుమ్మల, తాటి



**అశ్వారావుపేట:** మండల కేంద్రలో సుంకవల్లి వీరభద్రరావు. మనవరాలు విన్యశ్రీ వివాహం ఇటీవల జరగగా నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా నాగేశ్వరరావు

-- రెండవసారి ఎంపికతో సహచర ఉపాధ్యాయులు హర్షం

**కారేపల్లి, సెప్టెంబర్4 (మనం న్యూస్):** సింగరేణి మండల పరిధిలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల రేలకాయలపల్లి పాఠశాలలో తెలుగు భాషోపాధ్యాయులుగా పనిచేస్తున్న డీఎస్ నాగేశ్వర రావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా రెండవసారి ఎంపికయ్యారు. 1994 ఫిబ్రవరి 7 న గిరిజన సంక్షేమ శాఖలో మొదటి నియామకం పొంది ఏహెచ్ఎస్ ఇర్సులాపురం పాఠశాల, ఎహెచ్ఎస్ రేలకాయలపల్లి డిప్యూటేషన్ పై రెండు సంవత్సరాలు ఏజి హెచ్ఎస్ గొల్లగూడెం పాఠశాలలో 29 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేశారు. మన్య ప్రాంతంలో గిరిజన విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ, నూరు శాతం ఫలితాల సాధనలో వ ప్రశంసనీయమైన కృషి చేశారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతూ విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. బోధించే సబ్జెక్టులో నూరు శాతం ఫలితాలు సాధిస్తూ గిరిజన సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ ఆఫీసర్ లచే ఏజెన్సీ డీఈవో, డిప్యూటీ డైరెక్టర్ ల చేతుల మీదుగా సన్మానాలు, ప్రశంసలు పొందారు. 2021-2022 విద్యా సంవత్సరంలో ఎఫ్ఎసి హెచ్యం గా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల కామేపల్లి నందు అదనపు బాధ్యతలు తీసుకొని పదవ తరగతి మొదటి సంవత్సరంలోనే 31 మంది విద్యార్థులకు గాను 31 మంది విద్యార్థులు పాసై ఖమ్మం జిల్లా ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలలో నూరు శాతం ఫలితాలు సాధించిన ఏకైక పాఠశాల ఏజిహెచ్ఎస్ కామేపల్లిని నిలపడంలో విశేషమైన కృషి చేశారు. జిల్లా అధికారులు ఇచ్చిన ఎన్రోల్మెంట్ మించి నూరు శాతం చేయించి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో నో- వేకెన్సీ బోర్డు పెట్టినటువంటి పాఠశాలగా గుర్తింపు తీసుకువచ్చారు. పనిచేసిన ప్రతి పాఠశాలలో అభివృద్ధి పట్ల తనదైన ముద్ర వేసుకున్నారు .జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా రెండవసారి, గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ



భద్రాచలం నందు రెండు చోట్ల ఎంపిక అయిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు, నాలుగో తరగతి ఉద్యోగులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.

## వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కందాళ



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 4 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపొంగు వెంకటేశ్వర్లు నానమ్మగారైన పోలే పొంగు కాటమ్మ ఇటీవల కాలంలో మరణించిన విషయం తెలుసుకున్న పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి వారి గ్రామానికి వెళ్లి కాటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భాష బోయిన వీరన్న ,మండల పార్టీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి , డిసిసిబి డైరెక్టర్ పిఏసిఎస్ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ, చంద్రు తండ సర్పంచ్ మంచ నాయక్, చిర్ర లెనిన్, మహంకాళి సత్యనారాయణ,మేడ వెంకన్న, పోగుల జానకి రాములు, కుక్క ఎంకన్న, పిడియాల రామయ్య, పోలేపొంగు రాధాకృష్ణ, ప్రసాదు, రామ్మూర్తి, సురేష్, గుగ్గిళ్ళ లక్ష్మీనారాయణ, గంట వీరభద్రం, గంట వీరయ్య, కొర్లపాటి ప్రభాకర్, అర్తిమల లక్ష్మీనారాయణ, బొడ్డుపల్లి కుమారి, అమరావతి, సీమ ఈరమ్మ తదితరులు. పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సమావేశం



**మధిర, సెప్టెంబర్4(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తీసుకురావడం కోసం మధిర మండలం లోని ఆత్కూర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లె పోగు సత్యానందం అధ్యక్షతన ఏబిసి ఇన్చార్జిలు మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దారా బాలరాజు మాట్లాడుతూ రాబోయే కాలంలో తప్పకుండా కాంగ్రెస్ పార్టీ జెండా తెలంగాణలో ఎగరెస్తం, నాయకులూ, కార్యకర్తలు మరింత ఉత్సాహంగా ప్రజలను మమేకం చేసుకుంటూ ముందుకు పోవాలని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యులు పార్టీ విజయం కోసం కష్టపడి పని చేయాలన్నారు. దళితులకు 12 లక్షల రూపాయల దళిత బంధు, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, 500 రూపాయలకే గ్యాస్ బండ, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాలను కాంగ్రెస్ పార్టీ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా మల్లు భట్టి విక్రమార్క చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్కు ఎలా ఓట్లు రాబట్టాలనే విషయాలను బూత్ కమిటీ సభ్యులకు వివరించారు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలవడం ద్వారానే వారిని తమవైపు తిప్పుకోవచ్చని గడపగడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో కంభంపాటి కంచి పోగు లాజరు , కంభంపాటి రవికుమార్, మీనుగు చైతన్య, బొల్లెపోగు కిషోర్ ,కంభంపాటి వీరయ్య ,పలమల శ్రీను,కంభంపాటి బుల్లయ్య, నల్లపు ప్రేమ్ కుమార్, మీనుగు ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు నాగరాజు లాగా ఉన్నత చదువులు చదవాలి

టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 4(మనం న్యూస్) :** సామాన్యమైన వ్యవసాయ కూలీ కుటుంబంలో పుట్టిన డాక్టర్ డాక్టర్ తిమ్మిడి నాగరాజుని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఉన్నతమైన చదువులు చదవాలని టిపిసిసి సభ్యులు కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు మారుమూల గ్రామమైన బచ్చోడు గ్రామం లో బైండ్ల కులంలో పుట్టి ప్రపంచానికే ఆదర్శవంతమైన ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ దళిత మహిళా సాధికారత అనే అంశంపై డాక్టరేట్ పట్టా పొందిన డాక్టర్ తిమ్మిడి నాగరాజు తల్లిదండ్రులు తిమ్మిడి వెంకన్న, సుభద్ర, జీవిత భాగస్వామి రజితలను అభినందించారు. ఉన్నతంగా చదివినప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న ఆశయాలు అమలు చేసినరవుతారని అన్నారు. ప్రతి రంగంలో యువకులు కష్టపడి చదివి ఈ ప్రపంచానికే వెలుగు దివిటీలుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నాగరాజు కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంకెన వాసు. ఉన్నం రాజశేఖర్ . వెన్న బోయిన వెంకటరమణ. మోహన్. గొర్రెపాటి రవీందర్. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు తిమ్మిడి హనుమంతరావు. ఎన్నబోయిన శ్రీనివాసరావు. తిమ్మిడి మహేష్. సైదమ్మ. స్పందన తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 4 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్లను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యావసరంగా ఉపయోగపడుతున్నటువంటి స్వచ్ఛమైన జలాలను ప్రజలకు అందించాలని, అలా అందించినప్పుడే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్ ప్రోప్రైటర్లు షేక్ జిలాని, ఎస్కే యాకుబ్ పాషా మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ధరలో స్వచ్ఛమైన మంచినీటిని అందిస్తామని సహజ వనరుల నుండి వచ్చే నీటి ప్రత్యేకత తో పాటు అనేక ఖనిజాలు,పొటాషియం కాల్షియం సోడియం, మెగ్నీషియం ఈ రకమైన నీరు మానవ వినియోగానికి ఉపయోగపడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరబోయిన మౌనిక శ్రీనివాస్ సిపి ఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దంతాల బాలరాజు, గ్రామ ఉపసర్పంచ్ అన్నం లింగారెడ్డి, మండల ఎంపీపీ బోడమంగీలాల్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాషా బోయిన వీరన్న, మండల ఉపాధ్యక్షుడు భానోత్ రవి,ఏలువారిగూడెం సర్పంచ్ దేవవరం దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రాంబాబుకి నివాళులు అర్పించినరాయల



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 4 (మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన జిల్లా రాంబాబు గారి చిత్ర పటానికి టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు గారు పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,5000/- ఆర్థిక సహాయం చేశారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు మంకెన వాసు కిసాన్ కాంగ్రెస్ నాయకులు రమేష్ రెడ్డి పత్తి నాగేశ్వరరావు లచ్చు నాయక్ గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకట్ రమణ ఆశీర్వాదం రవీందర్ శ్రీను హనుమంతురావు ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్ గ్రామ యూత్ కాంగ్రెస్ రాజు మరియు తదితరులు పాల్గొన్నారు

## కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిఎం కే బసవయ్య

**– నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో పని చేయాలని సూచన**



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 04 (మనంప్రతినిధి):** సింగరేణి కార్పొరేట్ ఏరియా లోని వివిధ శాఖల్లో పని చేస్తూ మెడికల్ ఇన్వ్యాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి ఛాంబర్ లో జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్ సి కె బసవయ్య సోమవారం ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా కే.బసవయ్య మాట్లాడుతూ, తెలంగాణ సిఎం కేసీఆర్ మరియు సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ఎన్.శ్రీధర్, ఆదేశాల మేరకు కారుణ్య నియామకంలో భాగంగా ఈ రోజు 5 గురికి (బి.విజయ్ రాజ్, ఎండి.ఇస్మాయిల్, సిహెచ్.సందీప్, కే.సంతోష్ కుమార్, టి.సూర్య కుమార్ లకు ) నియామక పత్రాలు అందచేశినట్లు తెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అదృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. విధ్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్లు మాట్లాడుతూ, నియామకములో భాగంగా ఉద్యోగం పొందినందుకు సిఎం కెసిఆర్ కు, మరియు సింగరేణి సి అండ్ ఎండి ఎన్ శ్రీధర్ కు, డైరక్టర్(పా) ఎన్.బలరాంకు ఉత్తర్వులు అందచేసిన జిఎం పర్సనల్ కె బసవయ్యలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రములో డివై.పిఎంలు సుశీల్ కుమార్, జివి.కిరణ్ కుమార్, ఆసిస్టంట్ సూపరింటెండెంట్ ప్రభాకర్, సీనియర్ ఆసిస్టంట్ లు అజీజ్, స్వప్ననీల్, సింధు శ్రీ పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్

### టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో..

–18 వార్డునుండి ప్రారంభం – కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యం



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 04 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధి18 వ వార్డులో కాంగ్రెస్ నాయకులు ఫైజుద్దీన్ ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రతి ఇంటికి వెళుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇంటికి అయిదు లక్షల రూపాయలు ఇస్తుందని,ఆరోగ్యశ్రీ ద్వారా అయిదు లక్షల ఉచిత వైద్యం,ఇంటిలో ఇద్దరు వృద్దులు ఉంటే అయిదు వేల పెన్షన్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఆడబిడ్డలకు అయిదు వందలకే వంట గ్యాస్,అభయహస్తం, చేయూత ప్రతి నెల పించిన్ నాలుగు వేల రూపాయలు ఇస్తుందని, భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి పన్నెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తుందని, మహిళలకు పావలవడ్డీ రుణాలు, నిరుద్యోగుల భరోసా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ, బీసీ,యస్సీ,ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,డిగ్రీ చదివిన విద్యార్థిని ఎలక్ట్రికల్ స్కూటర్, నిరుద్యోగులకు ప్రతి సం'జాబ్ క్యాలెండర్ ఇలా అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమములో ఎడవల్లి కృష్ణకు స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీతో అందరికీ న్యాయం జరుగుతుందని, బి.అర్.యస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని, కెసిఆర్ కేవలం మాటలకే కానీ చేతల్లో గుండుసున్న చూపించారని, ప్రజలందరూ కూడా ఎప్పుడూ ఎన్నికలు వస్తాయి? కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బి.అర్.యస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఎదురుచుస్తున్నరాని ఎడవల్లి కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, చుంచుపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు సిరంగి శ్రీనివాస్, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బారెడ్డి, కొలిపాక సత్యనారాయణ, చుంచుపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చారి, ఐఎన్ టియుసి నాయకులు సైమన్, లక్ష్మీదేవిపల్లి బీసీ సెల్ నాయకులు పాంచాల నాగభూషణం, చంద్రగిరి సత్యనారాయణ, మైనార్టీ నాయకులు పక్రొద్దిన్, కుషాల్, నాగేంద్ర, కొమరయ్యా,పవన్, అదర్ష్ తదితరులు పాల్గొన్నారు

## గడప గడపకు కాంగ్రెస్

...బిఆర్ఎస్ ను గద్దె దించే లక్ష్యంగా ముందుకు సాగుతాం
...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యం
...మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, సెప్టెంబర్ 4 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు పట్టణంలోని శ్రీ శ్రీ నగర్,వినాయక నగర్, సుందరయ్య నగర్, బాలాజీ నగర్ లో ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన పాయం వెంకటేశ్వర్లు. డీ సీ సీ బీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య ఈ సందర్భంగా మహిళలు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇంటికి అయిదు లక్షల రూపాయలు ఇస్తుంది, ఆరోగ్యశ్రీ ద్వారా అయిదు లక్షల ఉచిత వైద్యం, ఇంటిలో ఇద్దరు వృద్దులు ఉంటే అయిదు వేల పెన్షన్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఆడబిడ్డలకు అయిదు వందలకే వంట గ్యాస్, అభయ నేస్తం చేయూత ప్రతి నెల పించన్ నాలుగు వేల రూపాయలు ఇస్తుంది. భూమి లేని రైతు కూలీలకు రూ. 12 వేల ఆర్థిక సాయం, మహిళలకు పావలవడ్డీ రుణాలు, నిరుద్యోగుల భరోసా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, నిరుద్యోగులకు ప్రతి సం బాబ్ క్యాలెండర్ ఇలా అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ ను వివరించారు. అనంతరం అయా ప్రజలు తమ సమస్యలు వివరించగా, తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యం.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చినా నిరుద్యోగ భృతి, అర్హులకు డబుల్ బెడ్ రూం తో పాటు, దళిత ముఖ్యమంత్రి, అర్హులకు దళిత బంధు, బీసీ బంధు వంటి పథకాలతో పాటు దాదాపు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అన్ని పథకాలు అర్హులైన వారికి అమలులో వైఫల్యం చెందిందని అన్నారు. అలవి కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెడుతోందన్నారు. పోడు భూములు కూడా అందరికీ పూర్తిగా ఇవ్వకుండా అరకొర పంచి మాయ మాటలు చెబుతోందన్నారు. బి.అర్.యస్ ప్రభుత్వం విఫలం అయింది. కేవలం మాటలకే కానీ చేతల్లో సున్న ప్రజలందరూ కూడా ఎప్పుడూ ఎన్నికలు వస్తాయి హస్తం గుర్తుకి ఓటు వేసి బి.అర్.యస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ప్రజలు ఎదురుచూస్తున్నరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాయం వెంకటేశ్వర్లు కి, తుళ్లూరు బ్రహ్మయ్య గారికి శ్రీ శ్రీనగర్,వినాయకనగర్, సుందరయ్య నగర్, బాలాజీ నగర్ పట్టణ ప్రజలు చిరునవ్వుతో స్వాగతం పలికారు. బ్రహ్మరథం పట్టారు. కాంగ్రెస్ పార్టీతో అందరికీ న్యాయం జరుగుతుందని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లాబాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

..ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య

**ఇల్లందు, సెప్టెంబర్ 04 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి కార్మిక సంఘం ఎఐటియుసి అనుబంద సింగరేణి కాలరిస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో జెకె ఓసి నందు ఫిట్ మీటింగ్ గడదాసు నాగేశ్వరరావు అద్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ సింగరేణి కంపెనీకి ఈ ఆర్థిక సంవత్సరం లాబాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని వారు యాజమాన్యం ను డిమాండ్ చెసారు. సింగరేణి లొ మొదటి వేజీబోర్డ్ నుండి పదొవ వేజీబోర్డ్ వరకు ఏరియర్స్ సింగరేణి కార్మికులకు ఇచ్చిన తర్వాతనే కోలిండియా కార్మికులకు ఇచ్చెవారని కోలిండియా కార్మికులకు రెండు లేదా మూడు వాయిదాలలో ఇచ్చిన సందర్భాలు ఉన్నవని కానీ సింగరేణి కార్మికు లకు ఓకేసారి ఇచ్చారని పేర్కొన్నారు. కానీ నేడు సింగరేణి కంటే ముందుగా పదకొండొవ వేతన బకాయిలు మొట్టమొదటిసారిగా కోలిండియా కార్మికులకు సెప్టెంబర్ 1వ తారీఖున ఏరియర్స్ ఒకేసారి చెల్లించారని సింగరేణి కార్మికులకు మాత్రం ఇచ్చే తేదీలను ప్రకటించకుండా రెండు వాయిదాలలో ఇస్తా మని ప్రకటించటం వెనుక ఎఐటియుసి ఇచ్చిన పిలుపు మేరకు కార్మికులు చేస్తున్న ధర్నాలు, నిరాహార దీక్షలను, పోరాటాలను నీరుకార్చటం కొరకు మేనేజ్మెంట్ చేస్తున్న నాటకం మాత్రమేనని కార్మికులకు ఏరియర్స్, లాబాల్లోవాటా ఒకే సారి ఇస్తే ఒక్కో కార్మికునికి షుమారుగా అయిదు నుండి ఏడు లక్షలు వరకు వస్తాయి. దీనివలన ప్రతి కార్మికునికి ఆర్థిక ప్రయోజనం జరుగుంతుందని. దీనిని వాయిదాలలో ఇస్తే దేనికి సరిగా ఉపయోగం ఉండదని. దీనికి కేవలం రెండు నుండి మూడు వేల కోట్లు చాలు యాజమాన్యానికి. వేలకోట్ల లాభాల్లో వున్న సింగరేణిలో డబ్బులు ఏమైన్నాయో కార్మికులకు చెప్పాలి. మనం సింగరేణి నుండి జెన్కోకు అమ్మిన బొగ్గుకు సుమారు పన్నెండు వేల కోట్లు. ఎస్టిపిపి నుండి ట్రాన్కోకు ఇచ్చిన కరంటుకు సుమారు పదిహేడు వేల కోట్లు. మొత్తం కలిపి ఇరవై తొమ్మిది వేల కోట్లు. ఇట్టి డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్నది నిజం కదా అని ప్రశ్నించారుసింగరేణి నష్టాలలో ఉండి బిఐఎఫ్ఆర్ కు పోయినప్పుడు కూడా ఏరియర్స్ కొలిండియా కంటే ముందే ఓకేదఫా లో కార్మికులు తీసుకున్న చరిత్ర ఉంది. రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి ద్వారా ప్రకటన ఇప్పించి రాత్రికి రాత్రి కార్మికుల ఖాతాలో వేసి రాష్ట్రప్రభుత్వనికి ఎన్నికల లభిద్ది చేకూర్చాటానికే యాజమాన్యం ఏరియర్స్ వాయిదావేస్తుంది వాస్తవంకాదా. సింగరేణి మేనేజమెంట్ ఆర్థిక పరిస్థితి పై శ్వేతపత్రం విడుదల చేయలాని డిమాండ్ చేస్తున్నాము అని వారు అన్నారు కార్మికులకు రావలసిన ఏరియర్స్ లాబాల్లోవాటా ఓకేసారి ఇవ్వాలని వెంటనే తేదీ ప్రకటించాలి లేకపోతే కార్మికులు పోరాటాలు కొనసాగించి అవసరమైతే సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో బ్రాంచి సహయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు,బ్రాంచి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, ఫిట్ కార్యదర్శి సంజీవచారి, దాట్లవేంకటేశ్వర్లు,పైడిరాజు, జక్కుల శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, అమ్మ ఆంజనేయులు,రావొజీ, తిరుమల రావు,నారాయణ, లింగన్న పాల్గొన్నారు.

## పారిశ్రామిక వాడ గా ఇల్లందు ప్రాంతం..

..సూక్ష్మ ,చిన్న మధ్యతరహా పరిశ్రమల స్థాపనే ఎమ్మెల్యే లక్ష్యం



**ఇల్లందు, సెప్టెంబర్ 04 (మనం న్యూస్):** ఇల్లందు నియోజక వర్గంలో సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల స్థాపనే ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అడుగులు వేస్తు న్నారు. మూడు సంవత్సరాలుగా ఎమ్మెస్ ఎం ఈ ద్వారా పారిశ్రామిక రంగంలో శిక్షణ ఇప్పించిన అభ్యర్థులకు పరిశ్రమల స్థాపన కోసం 32 కోట్ల రూపాయలతో నిర్మించబోయే పరిశ్రమలకు అనువైన స్థలాన్ని ఇల్లందు పట్టణంలోని స్టేషన్ బస్తీ లో రాష్ట్ర అధికార బృందం సోమవారం పరిశీలించింది. పరిశ్రమల స్థాపనకు అనువైన స్థలాన్ని పరిశ్రమల నిర్వహణ విద్యుత్, రవాణా మరి ఇతర మౌలిక సౌకర్యాల కల్పన గురించి అధ్యయనం చేసింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బానోత్ హరి సింగ్, జోనల్ మేనేజర్ పవన్ కుమార్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాట్ చంద్ర , డిలీట్ టి ఎస్ ఎల్ ఎల్ సి కన్సల్టెన్సీ మెంబర్. ఏకంబరనాథ్ , ప్రాజెక్ట్ జిఎం శివకుమార్ , ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాష , బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ , ఇల్లందు మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఘాజి , ఎం ఎస్ ఎం ఈ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంటెక్ మహేందర్ , టిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ నాయకులు ఎర్ర ఈశ్వర్ బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు మురళీ, రాచపల్లి శీను, నెమలి నిఖిల్, హరి ఇంద్రనగర్ వార్డు మెంబర్ నీలం రాజశేఖర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు



**అశ్వాపురం సెప్టెంబర్ 4 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ఆరిఫా రోష్ని వృద్ధాశ్రమం నందు. స్థానిక అశ్వాపురానికి చెందిన వై ఎన్ ఆర్ ట్రాన్స్పోర్ట్ ఎడ్ల మహేష్ మహేశ్వరి దంపతుల కుమార్తె మనస్వి పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేయించి వృద్ధాశ్రమంలో గల దాదాపు 25 మంది వృద్ధులకు బట్టలు, బ్రెడ్లు, పండ్లు వృద్ధులందరికీ అందజేశారు. పాప పుట్టినరోజును ఇంతమంది పెద్దల మధ్యలో జరపడం ఎంతో సంతోషంగా ఉందని వృద్ధ ఆశ్రమంలోనీ వృద్ధులతో వారి ఆశీర్వాదం స్వీకరించి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదుపరి సీతారాంపురం గ్రామంలోని జకేరియా సరోజినమ్మ వారు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని కొంత ఆర్థిక సహాయాన్ని కూడా చేశారు.

## ఓటర్ల కు ఈవీఎం–వీవీ ఫ్యాట్ లపై అవగాహన

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 4(మనం న్యూస్) :** ఎన్నికలు త్వరలో సమీపిస్తున్న నేపథ్యంలో అన్నపురెడ్డిపల్లి మండలం భీమునిగూడెం గ్రామ పంచాయతీలోని ఎలక్షన్ పోలింగ్ స్టేషన్–70 ఊటుపల్లి గ్రామ పంచాయతీలోని ఎలక్షన్ పోలింగ్ స్టేషన్–71 లో అధికారులు ఓటర్ల కు ఈవీఎం–వీవీ ఫ్యాట్ లపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించి ఓటు వేయు విధానం.ఈవీఎం పనితీరు గురించి అవగాహన చేశారు.కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి మండల ప్రజా పరిషత్ సుపర్డేంట్ ఎన్సిహెచ్ శ్రీనివాసరావు, అన్నపురెడ్డిపల్లి మండల తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ,అన్నపురెడ్డిపల్లి మండల ప్రజా పరిషత్ జూనియర్ అసిస్టెంట్ నారం వెంకటేశ్వర్లు,బిఎల్వోలు పాల్గొన్నారు.


### కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థ

# పాలనకు చరమగీతం పాడాలి

**–సిపిఎం రాష్ట్ర నాయకులు సోమయ్య**




**గార్ల సెప్టెంబర్ (మనం న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థత పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సిపిఎం రాష్ట్ర నాయకులు పి సోమయ్య అన్నారు.అధిక ధరలను నియంత్రించాలని రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో సోమయ్య మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోడి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నల్లధనం వెలికితీసి ప్రజల జన్ ధన్ ఖాతాలో వేస్తామని ప్రగల్భాలు పలికాడని అధిక ధరల పెరుగుదలతో దారిద్ర్యం, నిరుద్యోగం పెరుగుతుంటే ఆదాని,అంబానీ, కార్పొరేటర్ లకు దేశ సంపదను దోచి పెడుతున్నాడిని మండిపడ్డారు.నీళ్లు,నిధులు,నియమాకాలే లక్ష్యంగా ఏర్పడిన రాష్ట్రంలో సియం కేసీఆర్ కొంత మంది కి మాత్రమే పోడు హక్కు పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు.బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు,దళిత బంధు,బిసి బంధు,గృహలక్ష్మి పథకాలను కట్టబెడుతూ ప్రభుత్వ పథకాలని నీరు గార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పథకాల ఎంపికలో ఎమ్మెల్యే లు,అధికార పార్టీ నాయకుల జోక్యాన్ని తగ్గించి గ్రామ సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని,వృద్ధాప్య పెన్షన్ లు,రేషన్ కార్డు లు మంజూరు చేయాలని తదితర డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు స్వాతి బిందుకు అందజేశారు. ముందుగా స్థానిక నెహ్రూ సెంటర్ నుండి పట్టణ పురవీధుల గుండా దరఖాస్తు దారులు భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సిపిఎం మండల నాయకులు జి.రాజారావు, వి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి, బి.లోకేశ్వరావు, ఎ.వీరాస్వామి, ఆర్.శ్రీను, టి.రమా,బాబు,వి.మోహన్,ఎ.రామకృష్ణ,ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు, వి.కొండయ్య,ఎస్.వెంకటేశ్వర్లు,కై బాబు, మల్లయ్య,ఆర్.సాయిరాం, బి. వీరన్న,వివిధ గ్రామాల నుండి దరఖాస్తు దారులు భారీగా హజరైయారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్

**పెద్దవంగర, సెప్టెంబర్ 4, (మనం న్యూస్):** మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన దంతాలపల్లి సతీష్ కు సీఎంఆర్ఎఫ్ ద్వారా 49 వేల రూపాయల చెక్కును రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు అందించారు, ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిదని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అనారోగ్యం దృష్ట్యా హాస్పిటల్ ఖర్చులలో ఆర్థిక వెసులుబాటును కల్పించడంలో సీఎంఆర్ఎఫ్ ఎంతగానో దోహదపడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, రైతు కోఆర్డినేటర్ మల్లికార్జున చారి,బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కేశబోయిన కుమారస్వామి, దంతాలపల్లి శ్రీనివాస్, హనుమంతు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ పున: ప్రతిష్ఠకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

**పెద్దవంగర, సెప్టెంబర్ 4, (మనం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం వల్మిడి గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి విగ్రహాల పున: ప్రతిష్టకు మండలంలోని బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు, సోమవారం రోజున మండలంలోని దాదాపు అన్ని గ్రామాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో వల్మిడి గ్రామంలో శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రతిష్టించబోయే శ్రీరామచంద్రుని దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు, వాహనాలను స్థానిక ఎంపీపీ ఈదురు రాజేశ్వరి జెండా ఊపి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్ర శర్మ, నాయకులు శ్రీరామ్ సుధీర్, శ్రీరామ్ సంజయ్, వివిధ గ్రామాల మహిళా సంఘం సిఏలు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతక్రియల్లో పాల్గొన్న జెడ్పిటిసి

**తొర్రూర్, సెప్టెంబర్ 4 (మనం న్యూస్):** మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ దళిత నాయకుడు వేల్పుల వెంకన్న సతీమణి వేల్పుల యాకమ్మ (52) అకస్మాత్తుగా సిక్ అయి ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం హాస్పటల్లోనే మరణించారు, విషయం తెలుసుకున్న తొర్రూరు మండల జెడ్పిటిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ మడిపల్లి గ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎం ఈ ఎఫ్ ఉపాధ్యాయ సంఘంనాయకుడు సోమారపు ఐలయ్య , అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయిశెట్టి వెంకన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు నకిర కంటి వెంకన్న, రాయి శెట్టి ఉపేందర్ మాదిగ, వెల్తూరి పూర్ణచందర్ మాదిగ మడిపల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్, మాజీ ప్రధాన కార్యదర్శి టీఆర్ఎస్ ఎంకన్న మాజీ ఎంపిటిసి మందుల మల్లయ్య ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్ సతీష్, నాయకులు బండి పుల్లయ్య, వేల్పుల వెంకన్న, బిక్షం, వెల్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు విద్యార్థినిలకు అండగా జిల్లా షీ టీమ్

## గవర్నమెంట్ ఏ హెచ్ ఎస్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో సదస్సు




**కురవి, సెప్టెంబర్ 04 (మనం న్యూస్) :** జిల్లా ఎస్పీ చంద్రమోహన్ అదేశాల మేరకు జిల్లా సిసిఎస్ ,షీ టీమ్ ,ఏ హెచ్ టి యు భరోసా ఇంచార్జ్ సిఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏహెచ్ఎస్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ సునంద , షీ టీం సిబ్బంది ఏఎస్ఐ ఆనందం , ఉమెన్ పి సి పార్వతి, పిసి రమేష్ ,ఏ హెచ్ టి యు సిబ్బంది ,భరోసా సిబ్బంది జోష్ణ, రేణుక పాల్గొన్నారు. మహిళల చట్టాలు , షీ టీమ్ ఉపయోగాలు, డయల్ 100, ర్యాగింగ్/ ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ లపై,అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ సునంద మాట్లాడుతూ విద్యార్తినిలు క్రమశిక్షణ,సామర్థ్యం,పాజిటివ్ ఆలోచనలతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా ఏర్పరుచుకున్న లక్ష్యాలను చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలని, పోలీసులు మహిళల పిల్లల భద్రత కోసం నిరంతరం పని చేస్తున్నాయని, మహిళలు,విద్యార్థినులు ఆపద సమయంలో డయల్ 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656935లేదా క్యూఆర్ కోడ్ చేయవచ్చని తెలిపారు. నేటి కాలంలో బాల బాలికలపై మహిళలాలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు,యువతి యువకులు సైబర్ క్రైమ్ బారిన పడకుండా,అందరికి సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోయినట్లుగా గుర్తిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు,డయల్ 100 కి సమాచారం అందిస్తే వీలైనంత వరకు మీ డబ్బులు మీకు వస్తాయన్నారు. ఈ కార్యక్రమం నందు స్కూల్ ప్రధానోపాధ్యాయుడు బి వెంకన్న, హాస్టల్ వార్డెన్ పద్మ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణీలు బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

### ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష



**మరిపెడ, సెప్టెంబరు 4(మనం న్యూస్):** గర్భిణీలు బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని మరిపెడ ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష సూచించారు. సోమవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామ శివారు (పత్తికుంట తండా) అంగనవాడి కేంద్రంలోని బాలింతలు గర్భిణీలకు పోషణ్ మాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ శిరీష మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు తప్పకుండా అంగన్వాడి కేంద్రాలలో పేరు నమోదు చేసుకోవాలని వారందరికీ ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహారాలు తప్పనిసరిగా మీకు అందుతాయన్నారు. గుడ్లు, పప్పు ,ఆకుకూర, పాలు అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను సద్వి నియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో అబ్బాయి పాలెం సెక్టర్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు బెస్త సంపూర్ణ, కామిండ్ల లక్ష్మీకాంత, మద్దోజ్ కృష్ణకుమారి, ధరావత్ లలిత, అలవాల సత్యవతి, అంగన్వాడీ వర్కర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణి స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

# ప్రజావిజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించాలి



**మహబూబాబాద్, సెప్టెంబర్ 4(మనం ప్రతినిధి):** ప్రజావిజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ ఆదేశించారు.సోమవారం ఐ.డి.ఓ.సి. లోని కలెక్టర్ సమావేశమందిరంలో గ్రీవెన్స్ డే పురస్కరించుకొని ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి పలు విజ్ఞప్తులు స్వీకరించారు. మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామానికి చెందిన మెరుగు కిరణ్ తాను ఎస్సీ కులం నాకు చెందిన దళిత బంధు పథకం వర్తింప చేయడం లేదని అలాగే రెండు పడక గదుల ఇండ్లు, గృహ లక్ష్మి పథకాలు అర్హులకు వర్తింప చేయడం లేదని, అధికారులకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి అందించారు.కేసముద్రం మండలం తిమ్మంపేట గ్రామ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని ఉన్నతాధికారులు ఆకస్మిక పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని పెరుమళ్ళ చరణ్ గౌడ్, చందు, తరుణ్ విజ్ఞప్తి చేశారు.సిరోలు మండలం కొత్తూరు సి గ్రామానికి చెందిన మనిశెట్టి వేణు తన దరఖాస్తు అందిస్తూ తమ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ కు పి.ఈ.టి.నియమించాలని కోరారు.గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన బోడ తారమ్మ తన దరఖాస్తు అందిస్తూ కూలీ పనులకు వెళ్ళగా తన కుడికాలు విరిగినదని తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని జీవనోపాధికి ఇబ్బందులు పడుతున్నందున దివ్యాంగురాలు పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా 118 దరఖాస్తుల స్వీకరణ అనంతరం అదనపు కలెక్టర్ డేవిడ్ అధికారులను ఆదేశిస్తూ త్వరితగతిన విజ్ఞప్తులను పరిష్కరించాలన్నారు.ఈ గ్రీవెన్స్ డే లో జడ్పీ సీఈఓ రమాదేవి డిఆర్డిఓ సన్యాసయ్య జిల్లా అధికారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి...



**మహబూబాబాద్, సెప్టెంబర్, 04(మనం ప్రతినిధి):** సెప్టెంబర్ 15వ తేదీన జరిగే టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ ఆదేశించారు.సోమవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ సమావేశమందిరంలో తెలంగాణ రాష్ట్రం నిర్వహించే టెట్-2023 పరీక్షల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ పరీక్షల సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... టెట్ పరీక్షలను సమన్వయంతో నిర్వహించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధులు కావాలన్నారు.జిల్లాలోని 2 డివిజన్ లైన తొర్రుర్, మహబూబాబాద్ లలో పరీక్షలు నిర్వహించనున్నామన్నారు.ఈ నెల 15వ తేదీన నిర్వహించే టెట్ పరీక్ష లో పేపర్1, పేపర్ 2 ఉంటాయన్నారు. మొదటి పేపర్ ఉదయం 9:30 గంటల నుండి మధ్యహన్నాం 12గంటల వరకు జరుగనున్నదని, 17 పరీక్షా కేంద్రాలలో 3845 మంది పరీక్ష వ్రాయ నున్నట్లు తెలిపారు. మధ్యహన్నాం జరిగే పేపర్-2 పరీక్ష 2.30 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు 15 పరీక్షా కేంద్రాలలో 3242 మంది విద్యార్థులు పరీక్ష లకు హాజరు కానున్నట్లు తెలిపారు. మొత్తంగా 7087మంది టెట్ పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.పరీక్షల భద్రత కొరకు పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాట్లు, ప్రశ్నపత్రాలకు రెవిన్యూ,విద్యా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పర్యవేక్షణకు అదేశించామన్నారు. పరీక్షల పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు.పరీక్షా కేంద్రాల నిర్వహణకు విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగాను, మున్సిపాలిటీ నుండి శానిటేషన్, త్రాగునీటి సరఫరా , మరుగుదొడ్ల నిర్వహణ ఏర్పాట్లు, పరీక్షా కేంద్రాలలో గాలి, వెలుతురు ఉండే విధంగా లైట్స్, ఫ్యాన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.వైద్య శాఖ శిబిరాలు ఏర్పాటుచేయాలన్నారు.ి ఎ.సి. కెమెరా ల పర్యవేక్షణలో పరీక్షల నిర్వహణ చేపడతా మన్నారు. సెల్ ఫోన్ లకు అనుమతి లేదని అలాగే గాజులు, చెవి రింగ్ లు, బూట్లు తో పరీక్షాకేంద్రాలకు అనుమతించబోమన్నారు.ఆర్టీసీ అధికారులు పరీక్షా సమయాలను బట్టి బస్ లను నడపాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.ఈ సమన్వయ సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, ఆర్డీఓ అలివేలు, జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, ఆర్టీఓ వెంకన్న,తొర్రుర్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి, విద్యుత్ శాఖ డి.ఈ. సునీత దేవి, విద్యాశాఖ అధికారులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



**తొర్రూర్, సెప్టెంబర్ 04 (మనం న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహనా కలిగి ఉండాలని భారత టెలికం ప్రాదికార సంస్థ కాగ్ సభ్యులు రావూరి ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రం లోని సమత డిగ్రీ కళాశాలలో షేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలసామాజిక మాధ్యమాల్లో వచ్చే లింకులను క్లిక్ చేయడంతో అకౌంట్ లో ఉన్న డబ్బులు కాజేస్తున్నారని, అలాంటి మోసాలకు గురైనప్పుడు సైబర్ క్రైమ్ వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయాలని, వ్యాపార ప్రకటన లు, ఇతర ఎస్ ఎం ఎస్ లను నియంత్రణ చేయడం ఎలాగో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. టెలికం రంగంలో భారతదేశం లోనే ట్రాయ్ రెండో స్థానంలో ఉందని, వినియోగదారులు ఉత్తమ సేవలు పొందేలా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ట్రాయ్ నిబంధనల మేరకు నెట్ వర్క్ సంస్థ లు పని చేస్తాయని, 2006నుండి మొబైల్ నంబర్ పోర్టబిలిటీ అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ కోట రఘు నాథ రెడ్డి, ప్రిన్సిపాల్ వి. వెంకన్న, వసుంధర మహిళా కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు రమేష్, సి హెచ్. నరేష్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బీజేపీ అర్బన్ టౌన్ ఆధ్వర్యంలో మేరీ మీట్టి మేరా దేశ్ కార్యక్రమం ఘనంగా ప్రారంభం




**ఖమ్మం, సెప్టెంబర్ 4(మనం న్యూస్) :** బీజేపీ ఖమ్మం అర్బన్ టౌన్ కుమిలి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మేరీ మీట్టి మేరా దేశ్ కార్యక్రమం రోటరీ నగర్ శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం ఆవరణం నుండి పవిత్ర మట్టి సేకరణ చేసి కాలనిలోని పలువురికి ఇళ్లకు వెళ్లి మట్టి సేకరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆజాది కా అమృత్ మహోత్సవ లో భాగంగా నరేంద్ర మోడీ దేశంకోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల కోసం పవిత్ర అమృత్ గాట్ నిర్మించటం దేశానికి స్ఫూర్తి అన్నారు, అలాగే ఈ మహాసంకల్పం లో మమ్ములను భాగస్వామి చేసిన నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, దేవకీ వాసుదేవరావు, దొడ్డా అరుణ, కొలిపాక శ్రీదేవి, నీలిమ, సుగుణ, రమేష్, సురేష్, కోటి, మోహన్, పాల్గొన్నారు

# శాస్త్ర సాంకేతిక విజ్ఞాన రంగాల శక్తి విద్యార్థినులే

## చంద్రయాన్ -3 నమూనాను ప్రదర్శించిన ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు







**ఖమ్మం, సెప్టెంబర్ 4(మనం న్యూస్) :** సోమవారం నాడు 2023- 24 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సర విద్యార్థినులకు ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాగంగా విద్యార్థినులు 'చంద్రయాన్ -3 నమూనాను' ప్రదర్శించారు. కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినుల సమన్వయంతో రూపొందిన 'అందిన చందమామ' పుస్తకాన్ని కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలను ఎన్నుకున్న విద్యార్థినులకు మరియు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియచేసారు. విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసి చూపిస్తామని తెలిపారు. ఇండక్షన్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థినులకు కళాశాల నియమ నిబంధనలు,ప్రస్తుతవిద్యా విధానం, వివిధ కోర్సులు, లాబొరేటరీస్, ఇంగ్లీష్ కమ్యూనికేషన్స్ స్కిల్స్ లాబ్, ప్లేసెమెంట్ మొదలగు వాటి పై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థిని పరిశోధకురాలుగా ఎదగాలని పరిశోధనలపై పట్టు సాధించాలని కోరారు. విద్యార్థినులకు సాంకేతిక నైపుణ్యం చాలా అవసరమని వాటిని విద్యార్థినులకు సమకూర్చడంలో మా అధ్యాపకులు ముఖ్య పాత్ర పోషించడం జరుగుతుందని తెలిపారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక రోల్ మోడల్ అని వారు మిగిలిన వాళ్లకు స్ఫూర్తినిచ్చే విధంగా తయారు కావాలని తెలిపారు. విద్యార్థినులు ప్రదర్శించిన చంద్రాయాన్ -3 మోడల్ తయారు చేయటానికి విద్యార్థినులకు మూడు రోజుల సమయం తీసుకుందని, మోడల్ తయారు చేయడంలో సహకరించిన అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులు భవిష్యత్తుకు కావాల్సిన ప్రణాళికలను ఇప్పటి నుండే రూపొందించుకోవాలి కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ అద్భుతమైన విద్యను అందించడానికి మేము ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని, అకడమిక్ ఎక్సలెన్స్పై బలమైన దృష్టిని కలిగి ఉన్నామని మరియు అందరికీ సురక్షితమైన మరియు స్ఫూర్తిదాయకమైన అభ్యాసన వాతావరణాన్ని సృష్టించడంలో ఎప్పుడు ముందుంటామని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా మా విద్యార్థినులు ఉన్నతమైన ప్రతిభను కనబరుస్తున్నారని దానికి ఉదాహరణ విద్యార్థుల ప్రాజెక్టులు తెలంగాణ హబ్ మరియు యం.ఎస్.యం.ఈ లకు ఎన్నుకోబడటమే నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# గురువులు దిద్దిన గురుకులం 'బెల్లంపల్లి సిఓఈ'








## ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు పొందిన ఐనాల సైదులు















**ఖమ్మం, సెప్టెంబర్ 4(మనం న్యూస్) :** విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిస్తూ అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలలో ఒక్కరో ఇద్దరో ఉండడం సహజం. కానీ ఇక్కడ మాత్రం ప్రతి ఉపాధ్యా యుడు, అధ్యాపకుడు, ఉపన్యాసకుడు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులను ఉన్నత విద్యావకాశాల వైపుకు మళ్లిస్తూ గురుకులాలకే తలమానికంగా తమ పాఠశాలను నిలబెట్టారు.అదే బెల్లంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సిఓఈ),బెల్లంపల్లి.ప్రిన్సిపాల్ ఐనాల సైదులు సారధ్యంలో అనేక విజయాలతో ఆదర్శంగా నిలుస్తుందీ గురుకులం.

బోధనలో కాలానుగుణంగా వస్తున్న మార్పులను, 21వ శతాబ్దపు సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకొని ఎప్పటికప్పుడు విద్యార్థులకు చేరువుగా గ్లోబల్ నాలెడ్జ్ ని అందిస్తూ తమకు తామే సాటిగా నిలుస్తున్నారు ఇక్కడి బోదనా సిబ్బంది. కరోనా సమయంలో ఆన్లైన్ ద్వారా నిర్విఘ్నంగా బోధనను కొనసాగించి వహ్వా అనిపించారు.కరోనా విజృంభించి ప్రపంచమే పాఠశాలలకు మూతలు వేసిన సందర్భంలో ఉపాధ్యాయులు రిస్క్ తీసుకొని కోవిడ్ ప్రోటోకాల్స్ పాటిస్తూ విద్యార్థుల ఇండ్లకు వెళ్లి బోధన నిర్విఘ్నంగా సాగేలా చేశారు. ప్రతి గ్రామంలో గడపగడపకు గురుకులం పేరుతో విద్యార్థులను కలుస్తూ వారిని చదువుకు దూరం కాకుండా వారిలో దాగిన బోదనా సామర్థ్యాన్ని వెలికితీశారు.

మండలాల్లో, మేజర్ గ్రామపంచాయతీల్లో స్వేరో సర్కిల్స్ పేరుతో విద్యార్థుల చేతనే వినూత్నంగా బోధన చేపిస్తూ విద్యార్థులు సృజనాత్మక వైపుకు అడుగులు వేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని అమలు చేశారు.అటు తల్లిదండ్రులను ఇటు అధికారులను ఏకకాలంలో మెప్పించారు. మనస్సుంటే మార్గాలనేకమని నిరూపించారు.

ఆన్లైన్లో విద్యార్థులకు ప్రత్యేక పాఠ్యాంశాలను రూపొందించుకొని విద్యార్థులకు జూం, గూగుల్ వంటి ఆన్లైన్ వేదికల ద్వారా పాఠాలు బోధించి విద్యార్థులకు కరోనాకాలంలో పాఠ్యాంశాల్లో వచ్చే డౌట్స్ ను దూరంచేశారు.విద్యార్థుల్లో కరోనా అనంతరం వస్తున్న మానసిక మార్పులను గమనిస్తూ వారికి స్నేహపూర్వక వాతావరణంలో చదువుకునేలా తగిన ఏర్పాట్లను గురుకులంలో కల్పించి సమగ్ర శిశు అభివృద్ధికి బాటలు వేస్తున్నారు.విద్యార్థులను సబ్జెక్టుల వారీగా వారి ఇష్టా ఇష్టాలను పరిగణలోకి తీసుకుంటూ గ్రూపులు చేస్తూ బృంద చర్చలకు ప్రాధాన్యత ఇచ్చి విద్య బోధన వినూత్నంగా చేస్తున్నారు.

ఇప్పటివరకు సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నుండి 8 మంది బోధన సిబ్బంది ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు తీసుకుని తమదైన ప్రత్యేకతను చాటారు. అదేవిధంగా గత విద్యా సంవత్సరం 10వ తరగతి గణితంలో 54 మంది 10 జిపిఏ సాధించేలా తీర్చిదిద్దిన గణిత ఉపాధ్యాయుడు వరమని ప్రమోద్ కుమార్ కు అప్పటి కలెక్టర్ హోళీ కేరి ప్రత్యేకంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందించారు. లైన్స్ క్లబ్ మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు ఇప్పటివరకు 12 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించాయి. ప్రిన్సిపల్ గా పని చేస్తున్న ఐనాల సైదులు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నుండి రాష్ట్రస్థాయిలో రెండుసార్లు ఉత్తమ ప్రిన్సిపాల్ గా అవార్డు పొందారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులు,ప్రజాప్రతినిధులు,అధికారుల నుండి పలుసార్లు ప్రశంసలు పొందారు.

బెల్లంపల్లి బాలుర గురుకులం సాధిస్తున్న విజయాలు, విద్యార్థులు జాతీయ స్థాయిప్రవేశ పరీక్షల్లో చూపిస్తున్న ప్రతిభ ఆధారంగా భారత స్వాతంత్ర స్వర్ణోత్సవాలలో భాగంగా బెస్ట్ స్కూల్ అవార్డును నాటి ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్రెడ్డి నుండి అందుకున్నారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో స్వచ్ఛ గురుకుల అవార్డును అప్పటి కలెక్టర్ భారతి హోలీ కేరి నుండి అందుకున్నారు. బెల్లంపల్లి మండలం రంగపేట గ్రామాన్ని దత్తత తీసుకుని విద్యార్థులే స్వయంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఈచ్ వన్ టీచ్ టెన్ పేరుతో 100 శాతం అక్షరాశ్యత సాధించి అప్పటి జిల్లాకలెక్టర్ నుండి జిల్లా సాక్షరత అవార్డు పొందారు.అంతేక్కాదు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి నాలురు సంవత్సరాల కాలంలో సుమారు 8 లక్షల రూపాయలు ప్రోత్సాహక బహుమతులుగా విద్యార్థులు పొందడం విశేషం.అవార్డులు,రివార్డులు ఈ గురుకులానికి రావడం గురువుల కమిట్మెంట్ కు తార్కాణంగా నిలిచింది. అందుకే ఇది గురువులు దిద్దిన గురుకులం అయ్యింది.

# మంత్రి హరీష్ రావును కలిసిన బిఆర్ఎస్ అసమ్మతి నాయకులు

**సానుకూలంగా స్పందించినట్లు నాయకులు వెల్లడి**



**భద్రాచలం, సెప్టెంబర్ 4( మనం న్యూస్):** భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అసమ్మతి నాయకులు ఆర్థిక మంత్రి హరీష్ రావును సోమవారం నాడు హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బోధ బోయిన బుచ్చయ్య కు కేటాయించాలని,నియోజకవర్గం ఇన్చార్జిగా గా బాలసాని లక్ష్మీనారాయణనే కొనసాగించాలని కోరుతూ భద్రాచలం టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో పాటు బోధ బోయిన బుచ్చయ్య 5 మండలాల అధ్యక్ష ,కార్యదర్శులు,నాయకులు కలిసి భద్రాచలం నియోజకవర్గం లోని టీఆర్ఎస్ పార్టీ విజయ అవకాశాలపై చర్చించినట్లు నాయకులు తెలిపారు. తేల్లం వెంకట్రావు ఒంటెద్ది పోకడలు అవలంబిస్తున్నారని, వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ జాయిన్ అక్కడ టిక్కెట్ రాదని గ్రహించి, మళ్లీ బిఆర్ఎస్ టికెట్ ఆశించి పార్టీలోకి రావటం వలన విజయవకాశాలు సన్నగిల్లుతున్నాయని మంత్రి హరీష్ రావు దృష్టికి నాయకులు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు వారితో మాట్లాడుతూ బుచ్చయ్య రాజకీయ ప్రస్థానం తనకున్న ప్రజా బలం, పార్టీలో చేస్తున్న సేవలు అధిష్టానం దృష్టిలో ఉన్నాయని, ముఖ్యమంత్రి కెసిఆర్ భద్రాచలం నియోజవర్గంపై మంచి నిర్ణయం తీసుకుంటారని వారికి చెప్పినట్లు నాయకులు తెలిపారు. మంత్రి హరీష్ రావు ని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ,బోధ బోయిన బుచ్చయ్య, నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్ష కార్యదర్శులు అరికెళ్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి,గంప రాంబాబు, పెనుమల్లా రామకృష్ణ రెడ్డి, యశోద నాగేష్,బల్ల రాంబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.